నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 12 | మార్చి | 2024 | పేజీలు : 10



## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



6 లో



# చేరికలు చేయికి కలిసొచ్చేనా...
# కలచెదిరేనా....

- కాంగ్రెస్ టార్గెట్ డబుల్ డిజిట్
- మేమొస్తాం...మీరేమంటరు
- మంత్రులను కలుస్తున్న భారాస నేతలు
- ఒకే సామాజిక వర్గం కావడంతో చేయికలుపుతున్నారు
- అన్ని అనుభవించిన వారే సైలెంట్ గా సైడ్ అవుతున్నరు
- ఓటమికి ఊపిరిపోసిన ఉత్తములే జంపిజపాంగ్స్
- ఔను వాళ్ళొద్దంటున్నా..వీళ్ళు వస్తామంటున్నరు
- ఏంచేద్దాం నేతల తర్జన భర్జన
- కాంగ్రెస్ పార్టీ కలగూర గంప అవనుందా
- బిఆర్ఎస్‌కు భారీ షాక్
- ఏమీ అనలేని స్థితిలో బిఆర్ఎస్



డోర్నకల్, మార్చి 11 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రాజకీయ వేడి రసవత్తరంగా సాగుతోంది. టి కాంగ్రెస్ అధిష్టానం డబుల్ డిజిట్‌పై గురి పెట్టి జిల్లా, నియోజకవర్గం ,మం డల గ్రామ, వార్డు స్థాయిలలో ఇందిరమ్మ కమిటీల నిర్మాణం చేపట్టింది.కారు దిగి చెయ్యందు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న బి ఆర్ ఎస్ నేతలు ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో రాయభారం చేస్తున్నారు.కనుసైగతో కాం గ్రెస్ పార్టీ లో చేరడానికి క్యూ కడుతున్నారు.అగ్రనేతలు సై అన్నా, క్యాడర్ నై అనడటంతో ఏంచేద్దాం అంటూ నేతలు మల్లగుల్లాలు మిగతా 2లో..

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో కాజీపేట ఫాతిమానగర్ లోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి మిగతా 2లో..

## రంజాన్ మాసం ప్రారంభం



నేటి నుంచే పవిత్ర ఉపవాస దీక్షలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముస్తాబైన మసీదులు

2 లో

## పేదోడి సొంతింటి కళను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించుకున్నాం

హనుమంతుడి గుడి లేని ఊరు లేదు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు

కేసీఆర్ పాలన అంటే నలుగురి కుటుంబ పాలన

కాంగ్రెస్ పాలన అంటే నాలుగు కోట్ల మంది ప్రజా పాలన

మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో



## పేదోడి సొంతింటి కళ ను నెరవేర్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్ : పేదోడి సొంతింటి కళ ను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని , పేదోడి సొంతింటి కళ ను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంఛ నంగా ప్రారంభించుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల పేదోడి సొంతింటి కళ నెరవే రుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే జనం పార్టీ పేదల పార్టీ సకల జనుల పార్టీ అని అన్నారు. ఇచ్చిన హామి మేరకు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపుతుందని చెప్పారు. ఇ ప్పటికే మహిళ లకు బస్సులో ఉచిత ప్రయాణం అమలు, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ ఇప్పుడు సొంతింటి కళ నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్లు అన్నారు. ధనిక రాష్ట్రమని డబ్బా కొట్టిన కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పు చేసి ఊరికి 7 ఇళ్లు అయిన ఇచ్చిండా అని ప్రశ్నించారు. పదేండ్లు అధికారమిస్తే వందల ఎకరాల ఫార్మ్ హౌజ్ కట్టుకున్నాడు తప్ప పేదల ఇళ్ళ కు ఒక్క ఇటుకైనా పేర్చాడా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలను అందించడమే కాదు ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కూడా అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో హనుమంతుడి గుడి లేని ఊరు లేదు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం చాలా పారదర్శకంగా నిజమైన లబ్దిదారులకు అందుతుందని పేదోడి సొంతింటి కళ ను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు ఇస్తామని ఇవ్వలేక పోయిందని, పేదొడికి సొంతింటి కళను దూరం చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లక్షలాది ఇళ్ల నిర్మాణం చేశామని ఇప్పుడు మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన లో ప్రజా ప్రభుత్వం లో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా 90 రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



మొదటి పేజీ తరువాయి..

సాధించగా సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతు విద్యార్థులు శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవడమే కాకుండా నిత్యజీవితంలో కూడా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. జన విజ్ఞాన వేదిక సంస్థ సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు పాటుపడుతూ , విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా నుండి సెయింట్ గాబ్రియేల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రథమ హుమతి సాధించిన విద్యార్థులు బి సాత్విక్ రెడ్డి, పి నైధ్రువ, వై వరుణ్, గైడ్ టీచర్ ఎం. శిరీషలకు సర్టిఫికెట్ల ప్రదానంతో పాటు బహుమతులుగా టెలిస్కోపు, మైక్రోస్కోపులను కలెక్టర్ చేతుల మీదుగా సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంథోనీ కి జన విజ్ఞాన వేదిక వారు అందజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఇంచార్జి నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు డాక్టర్ రాములు, కాజీపేట పురుషోత్తం, ప్రొఫెసర్ రామారావు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేరికలు చేయికి కలిసొచ్చేనా..

# కలచెదిరేనా..

మొదటి పేజీ తరువాయి..

పడుతున్నారు.పదేళ్ళు పల్లకి మోసిన కార్యకర్తల మనోగతం తెలుసుకోకుండా చేరికలేంటని చిర్రెత్తుతున్నారు.ఊరూరా మూకుమ్మడిగా తీర్మానాలు చేస్తున్నారు.చేరికలపర్వం తెరపైకి రావడంతో రాబోవు ఎన్నికలలో అసహనం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తల పనితీరు కంచె చేను మేసినట్లు అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేరికలను నేతలు స్వీకరిస్తున్న కార్యకర్తలు తిరస్కరిస్తున్నారు.పదేళ్ళు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన వారితో దోస్తీ ఏంటని తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. కావడి మోసిన కార్యకర్తలను బలిపశువులను చేస్తారా అంటూ మండిపడుతున్నారు.నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఎదురు తిరగడంతో ఈ పరిణామాలు ఎటుదారితీస్తాయోనని నిరసన సెగ చేతికి తగలకుండా నేతలు హైదరాబాద్ కేంద్రంగా చేరికల కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఇప్పటికే వర్గాలుగా ఏర్పడి ఎమ్మెల్యే, ఎంపి టికెట్ ఆశించి భంగపడిన నెహ్రూనాయక్ కి డైరెక్టర్ పోస్ట్ తో సరిపెట్టారు. అనూహ్య విజయం తో ఎమ్మెల్యే గా గెలిచి ప్రభుత్వ విప్ గా జాక్ పాట్ కొట్టిన రాంచందర్ నాయక్, స్థానికులు నెహ్రూ నాయక్ వర్గం పట్ల చిన్నచూపు చూడటం, కనీసం షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంతో కొంత నేతల మధ్య సమన్వయం లోపం కారణంగా తలనొప్పి గా మారింది.వరుస చేరికలతో కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఏర్పడి కలగూర గంపలా మారింది . పార్లమెంటు ఎన్నికల ముందే కారు పార్టీని ఖాళీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఇదే జరిగితే నాటి బి ఆర్ ఎస్ పార్టీ కి పట్టిన గతే అధికార కాంగ్రెస్ పార్టీ కి పడుతుందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.చేరికలతో హస్తం గీత మారేనో,లేక మొదటికే ఎసరు వస్తుందేమో వేచిచూడాలి. ఉమ్మడి జిల్లాల్లో బి ఆర్ ఎస్ బీడు బడ్డది. ఆవిర్భావం నుంచి నాటి టి ఆర్ ఎస్ పార్టీ ఎన్నో దక్క ముక్కలు తిన్నా మొన్నటి ఓటమితో పార్లమెంటు బరిలో నిలబడేందుకు జంకుతున్నారు.ఒత్తిడి తీసుకుని వచ్చి పోటీ చేయాలని ఆదేశిస్తే అంతా పార్టీ చూసుకోవాలని షరతులతో కొర్రీలు పెడుతున్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఓ వెలుగు వెలిగిన నేతలు కారు కు ట్రబులిస్తున్నారు. దీనితో బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఎంపి స్థానాలకు అభ్యర్థుల భర్తీకి మల్లగుల్లాలు పడుతున్నారు. తొలినాళ్ళలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించిన, వరుస ఫిరాయింపులు కెసిఆర్ ను కలవరపెడుతున్నాయి. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం, ప్రత్యర్థులను అంచనా వేయడం లో కెసిఆర్ కు మించిన చతురత సమయస్ఫూర్తి మరెవరికీ సాధ్యం కాదనడం లో అతిశయోక్తి లేదు.

### బిఆర్ఎస్‌కు నేతల బిగ్ షాక్:

జిల్లాల,నియోజకవర్గాల్లో వరుస రహస్య సమావేశాలు నిర్వహిస్తూ. అసంతృప్తులతో మంతనాలు జరుపుతున్నారు.తమ పరివారం తో సహా హస్తం తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుని సమాయత్తమవుతున్నారు. ఉదయం సమావేశాల్లో వేదికలపైన ఉన్నవారే రాత్రికి రాత్రే తమ నిర్ణయాన్ని మార్చుకుని జెండా ఎత్తేస్తున్నారు.పదేళ్ళు అధికారంలో అన్ని అనుభవించిన వారే సైలెంట్ గా సైడ్ అయిపోతున్నారు.కింగ్ మేకర్లుగా ఉన్న కీలకనేతలు తమ అధినేతలకు బిగ్ షాక్ నిస్తున్నా పోతే పోనీ ఏంచేద్దామని నిట్టూరుస్తున్నారు.అధికారం పోయిన అహంకారపు ఊసు తూడ్చుకోని కళ్ళుతెరచి కష్టించే కార్యకర్తలను గుర్తించి అవకాశమిస్తే కొంత కలిసి వచ్చే విధంగా పరిస్థితి మారవచ్చని అంచనా వేస్తున్నారు.

### ఉత్సవ విగ్రహాలు ఎమ్మెల్యేలు..

ఉమ్మడి జిల్లాల్లో గిరిజన ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాల్లా మారారు. చేరికలు, ఆయా జిల్లాల నామినేటెడ్ పోస్టుల భర్తీల్లో ఇంచార్జి మంత్రులు, సలహాదారులు, సీనియర్ నేతల జోక్యంతో కష్టించిన వారికి గుర్తింపు దక్కలేదని, నిట్టూరుస్తున్నారు.రెడ్డి నేతలకు కాంగ్రెస్ రెడ్ కార్పెట్. గిరిజన నేతలుగా ఉండి,గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కి,గతంలో తోటి గిరిజన ఎమ్మెల్యేలపై రెడ్డి నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారని విమర్శల గీతాలాపన చేసిన వారే రెడ్డి నాయకుల చేతుల్లో గిరిజన ఎమ్మెల్యేలు కీలుబొమ్మలా మారారు.బిఆర్ఎస్ ను చిత్తు చేయడమే ఉమ్మడి లక్ష్యం. బిజెపి ,కాంగ్రెస్ ఎత్తులు.అంతర్ముఖం.బిఆర్ఎస్ కాంగ్రెస్ కలిసివచ్చే సెగ్మెంట్ లో బిజెపి సైలెంట్ మోడ్.బిజేపి కి కలిసి వచ్చే సెగ్మెంట్ లో కాంగ్రెస్ నోకామెంట్ . కారు పార్టీకార్యకర్తల అసంతృప్తి కాంగ్రెస్ క్యాష్ చేసుకోనుంది.క్రాస్ ఓటింగ్ తో బిజేపికి లబ్ది చేకూర్చే విధంగా కాంగ్రెస్ అనుసరిస్తుంది. చెదిరిన నూ'కల.'ఏళ్ళ తరబడి నిరీక్షణ.సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం సుమారు నాలుగు పార్లమెంటు సెగ్మెంట్లలో తన ఆధిపత్యాన్ని కొనసాగించగల చరిష్మా ఉన్న నేతకు ఏస్థాయి గౌరవం దక్కనుందో వేచిచూడాలి.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

మంగపేట, మార్చ్ 11, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో గల పదో తరగతి విద్యార్థులకు శ్రీ జ్ఞాన సరస్వతి పీఠం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ పీఠాధిపతి పవన్ కుమార్ శర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు మరియు స్టేషనరీ అందజేశారు. ఈ నేపథ్యంలో రాజుపేటలోని ఉన్నత పాఠశాలలో గల 42 మంది విద్యార్థులకు సైతం అందజేయగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర్ రావు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి 11, చుంచుపల్లి 21 , కేజీబీవి చుంచుపల్లి 11, జడ్పిహెచ్ఎస్ మల్లూరు 18 , జడ్పీహెచ్ఎస్ నరసింహసాగర్ 8, జడ్పిహెచ్ఎస్ మంగపేట 45, జెడ్ పి హెచ్ ఎస్ కమలాపూర్ 40 మొత్తం 160 మంది విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ వారు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గడ్డి శ్రీనివాస్, రాజుపేట జడ్పీహెచ్ ఉపాధ్యాయులు బాలాజీ , గడ్డం శ్రీనివాస్, పావని వీరనారాయణ, ఎస్ జమున, ఏ పావని , డి పద్మ, బి లావణ్య, బి.మహదేవి , ఆస్మా బేగం, సొసైటీ చైర్మన్ తోట రమేష్, పాఠశాల పూర్వ విద్యార్థి ఉండవెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం

హనుమకొండ , మార్చి 11, మేజర్ న్యూస్: రంజాన్ మాసం వచ్చేసింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ముస్లింలు సోమవారం నెలవంక దర్శనం చేసుకున్నారు. రాత్రి మసీద్ లో తరావీహ్ నమాజ్ల ద్వారా మంగళవారం నుంచి రంజాన్ ఉప వాస దీక్షల మాసాన్ని ప్రారంభించుకోనున్నారు. రంజాన్ పండుగ ఆరంభాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల ను రంగులు, విద్యుత్ దీపాల అలంకరణలతో ముస్తాబు చేశారు.

# శతగాత్రుడికి ఆర్ధిక సహాయం

## బ్లడ్ డోనర్స్ సేవలు భేష్: యస్ ఐ. గుర్రం కృష్ణ ప్రసాద్



ఏటూరునాగారం మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట గ్రామం కు చెందిన చింత మోహన్ కు బైక్ ఆక్సిడెంట్ జరిగి కాలు చెయి విరగటం జరిగింది. వాళ్ళ ఆర్థిక పరిస్థితి గమనించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ దాతల ద్వారా 35,000/- రూపాయలు సేకరించి, వారి కుటుంబ సభ్యులకు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం యస్. ఐ.గుర్రం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికీ అండగా ఉంటున్న బ్లడ్ డోనర్స్ ను అభిందించినారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, కునూరు మహేష్, గండపల్లి నర్సయ్య, పెంటి భరత్, ఎట్టి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..!

రాజకీయ లబ్ధి కోసమే ఎర్రబెల్లి దుష్ప్రచారం

రైతులను మభ్య పెడుతూ స్వలాభం కోసం ఆరాటం

దేవాదుల కాలువ ద్వారా పాలకుర్తికి సాగునీరు

అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి వినతి

రెండు రోజుల్లో రైతులకు సాగునీరు

అందిస్తామని మంత్రి హామీ

ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సిరెడ్డి



పాలకుర్తి, మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య ): రైతుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఇంతకుముందే జిల్లా ఇంచార్జీ, రెవిన్యూ,సమాచార పౌర సరఫరాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వివరించానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులను మంత్రి ఆదేశించారని ,జిల్లాలోని దేవరుప్పుల,పాలకుర్తి మండల రైతుల పంట పొలాలను కాపాడేందుకు సాగునీరు వెంటనే అందించాలని ఆదేశించారని తెలిపారు. కొంతమంది కావాలనే వారి రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఒకటి,రెండు రోజుల్లో దేవాదుల కాలువకు పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతులు పండించిన పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని,మంత్రిని కలిసిన విషయం తెలిసినా కూడా వారి స్వలాభం కోసం రైతులను మభ్యపెడుతున్నారని,రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని,ఎవరు కూడా ఆందోళన చెందవలిసిన అవసరం లేదని,రైతులకు సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడుతామని ఎమ్మెల్యే తెలిపారు.

## సిగ్గు, శరం లేకుండా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరేవారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ముఖ్య నాయకులు రాజశేఖర్, సోమిరెడ్డి



నర్సింహులపేట మార్చి 11 సూర్యా మేజర్ న్యూస్. సిగ్గు శరం లేకుండా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరే వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ముఖ్య నాయకులు రాజశేఖర్, సోమిరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షంలో ఉంటే ఎన్నో కేసులు బనాయించి పెట్టిన నాయకులే కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకోవడం సిగ్గు సేటు అని వారు అన్నారు. వారిని గ్రామాలలో తిరుగుతుంటే వారి వారి గ్రామాల ప్రజలే కుక్క కాటుకు చెప్పు దెబ్బ లెక్క చేస్తారని వారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునర్ పరిశీలన చేసుకోవాలనివారు కోరారు. ఏదో ఒక హోదాకు సంబంధించిన వ్యక్తులే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరే వారు కాబట్టి మండల ప్రజల ముందు వారి నిజాయితీ నిరూపించుకొని వారు అన్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ కు అన్ని విషయాలు తెలుసు కాబట్టిపార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్, రఫీ, గుండాల బిక్షం, మెరుగు నరేష్, మంచినీళ్ల రఘు, గుగులోతు రవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులుపాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 11 మేజర్ న్యూస్: ఈనెల 16 న నిర్వహించే లోకు అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజి మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విలువైన సమయం వృధా కాదని, డబ్బులు కూడా పొదుపవుతాయని జడ్జి అన్నారు. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాలను పెద్దవి చేసుకోకూడదని కోర్టులకు ఎక్కి విడాకులు తీరుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. భారతీయ వివాహ వ్యవస్థకు అందరు లోబడి జీవించాలని కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కరించబడతాయని ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్ ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ చలాన్ కేసులు, డిసాస్టర్ మానేజ్మెంట్ సంబంధించిన కేసులు ప్రతీరోజు పరిష్కరించబడతాయన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లించినా తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉంటుందని జడ్జి తెలిపారు.



## ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

భూపాలపల్లి టౌన్ మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను జిల్లా అదనపు కలెక్టర్ కె, వెంకటేశ్వర్లు స్వీకరించారు మొత్తం 15 వినతులు రాగ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల ను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



గణపురం మార్చి11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రాములు ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటి వెనుక వైపు నుండి మంటలు చెడరేగాయి. వెంటనే రాములు కుటుంబ సభ్యులు అప్రమత్తమై చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లోని ఫర్నిచర్ ముఖ్యమైన ఎలక్ట్రానిక్ వస్తువులు వంట సామాగ్రి పూర్తిగా కాళి బూడిదయ్యాయి.ఈ ప్రమాదంలో సుమారు మూడు లక్షల పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఎడ్ల రాములు విజ్ఞప్తి చేశారు.


## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణీ



గణపురం మార్చి11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం ప్యాడ్ లు పెన్నులను పంపిణీ చేశారు ప్రతి సంవత్సరం అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా పే బ్యాక్ ది సొసైటీ నినాద ఆశయంతోపరీక్ష పెన్నులు ప్యాడ్లు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి పరీక్ష లో మంచి మార్కులు సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి సతీష్ కుమార్ సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ మారపల్లి ప్రభాకర్ మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్ చిలువేరు ఉదయాకర్ ఉపాధ్యాయులు భరత్ కుమార్ కుమారస్వామి షకీరా బేగం రాంబాబు రమేష్ శ్రీనివాస్ స్వామి దేవేందర్ సదానందం అంజద్ అనిత నాయకులు రవికుమార్ సాంబయ్య సదానందం కార్తీక్ సంపత్ ఐలయ్యాలు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## నూతన చైర్మన్‌గా పెండ్యాల ప్రభాకర్



ఏటూరునాగారం. మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య : సాయిబాబా ఆలయ కమిటీ నూతన కార్యవర్గంను సోమవా రం ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి పెండ్యాల ప్రభాకర్, పాల్తియా సార య్య, వంగూరి నాగేశ్వరరావు పోటీలో ఉండగా ఓటింగ్ ద్వారా ఎన్నికను చేప ట్టారు. ఓటింగ్లో పెండ్యాల ప్రభాకర్ కు అత్యధిక ఓట్లు రావడంతో చైర్మన్ గా ప్రకటించారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా బచ్చు సతీష్ ఉపాధ్యక్షుడిగా పర్వతాల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గంజి రమేష్ ,ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్ ను ఎన్నుకున్నారు. ఎన్నిక సమావేశంలో ఆలయ అర్చకులు సుదర్శన్ స్వామి, మాజీ అధ్యక్షులు మెరుగు సత్యం జాస్తి శ్రీకాంత్, బచ్చు సత్యనారాయణ చెన్న ముత్తయ్య తో పాటు తాడూరి రఘు, పర్వతాల లాలయ్య,బొలసాని గౌరీ శంకర్, పోగుల లక్ష్మీనారాయణ, కాత యాదగిరి,అటికే కృష్ణ,గాడిచర్ల కృష్ణ,గంజి స్వామి, సప్పిడి రాము, గాడిచర్ల శేఖర్, బట్టు రమేష్,మెరుగు వెంకటేశ్వర్లు, నూతి రమేష్, దీనబాందవ స్వామి, ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.










## మెపా రాష్ట్ర అధ్యక్షులుగా పులి దేవేందర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మెపా రాష్ట్ర అధ్యక్షులుగా పులి దేవేందర్ నియామక మయ్యారు. హైదరాబాద్ లో జరిగిన మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులి దేవేందర్ ముదిరాజ్ ను మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ కి రాష్ట్ర అధ్యక్షులుగా అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దేవేందర్ కు ముదిరాజ్ పెద్దలు, ఆయన అభిమానులు వివిధ కులాలు, సంఘాలక తీతంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరిని కలుపుకుని ముందుకు వెళతానని, రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానన్నారు.అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తానని నా ఎన్నికకు సహకరించిన మెపా కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేసవికాలం దృష్ట్యా నీటి సరఫరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మహబూబాబాద్, టౌన్,మార్చి11, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన వేసవి కాలం కార్యాచరణ ప్రణాళికపై మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ కమిషనర్ నోముల రవీందర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పట్టణంలో వార్డులలో ఉన్నటు వంటి నీటి సరఫరా సమస్యలను కౌన్సిలర్లు తెలుపగా పరిష్కరించేందుకు మరియు పట్టణంలో వేసవి కాలంలో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వేసవి కార్యాచరణ ప్రణా ళికలో భాగంగా చేయవల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కొరకు కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో నీటి సరఫరా సమస్యలు మరియు వేసవి కాలంలో తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేయుట కొరకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఇ ఉపేందర్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మా రెడ్డి, సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, సిపిఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, వార్డు కౌన్సిలర్లు,



మున్సిపల్, విద్యుత్ అధికారులు, ఇంజనీరింగ్ నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చింది

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూర్: మార్చి 11, (సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని జి.ఎస్.ఆర్.గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్.కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చి నేడు ఆ హామీలను అమలుచేయడం విస్మరిచిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని అన్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటుతున్న ఇంకా ఏం అభివృద్ధి పనులు చేయడం లేదని అన్నారు. పల్లెల్లో, పట్టణాల్లో నీళ్ల లేక ప్రజలు ట్యాంకర్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కరువు వచ్చిందని అన్నారు.గత పది ఎండ్లలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు ఎలాంటి కరువు పరిస్థితి లేదన్నారు.ప్రజాపాలన అని హడావిడి చేశారే కానీ ఏనాడు ప్రజల సమస్యలు పరిష్కరించింది లేదన్నారు.మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభు త్వంపై ప్రజల్లో ఆదరణ కొల్పోతున్నదన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.పార్టీకి ప్రజల మద్దతు ఉంటుందన్నారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు తెలియచేయాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజ కవర్గం నుండి అత్యధిక మెజారిటీ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థికి ఇవ్వాలని అన్నారు.కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీఇచ్చారు. బి.. ఆర్.ఎస్ .కార్యకర్తలు, ధైర్యంగా ఉండాల న్నారు. అకారణంగా మా పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు.కొంత మంది వారి స్వార్థం కోసం కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరుతున్నారని వారి వల్ల బి.ఆర్.ఎస్.పార్టీకి నష్టం ఏమీలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు ,బి.ఆర్.ఎస్. నాయకులు ,కార్యకర్తలు,యూత్ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జల్లిలో గృహజ్యోతి జిరో కరెంటు బిల్లు ప్రారంభం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో గృహ జ్యోతి జీరో కరెంట్ బిల్లును కాంగ్రెస్ గ్రామ అధ్య క్షులు బాదావత్ బాలు ప్రారంభించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు బిల్లు ఇచ్చి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రవి, మంద శంకర్, ఇండ్ల సునీల్, వంగపండ్ల చిన్న రాజు, గందె అభిలాష్, యాట శరత్, బిట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నూతన ఎస్.హెచ్.ఒ బాధ్యతలు స్వీకరించిన సీఐ క్రాంతి కుమార్



ఆత్మకూర్ మార్చి 11 (సూర్య న్యూస్): ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లలో నూతన ఎస్హెచ్ఓ గా సిఐ క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన సంతోష్ పిసిఆర్ కు బదిలీ అయ్యారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో గతంలో క్రాంతి కుమార్ ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టి విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించారు. కాగా సీఐగా క్రాంతి కుమార్ ఆత్మకూరుకు బదిలీపై రావడం పట్ల మండలంలోని ఆయా పార్టీల నాయకులు,ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటుకై చలో హైదరాబాద్

## జిఎస్పి రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య



వెంకటాపురం నూగూరు మార్చి 11 సూర్య మేజర్ న్యూస్: మలుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో జిఎస్పి రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి.ఆదివాసి విద్యార్థులతో మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థులకు ఆదివాసి కోయ భాష పుస్తకాలను మంజూరు చేయాలని ఆదివాసి విద్యార్థులకు సూచించారు. ఆదివాసి విద్యార్థులను నాన్యతమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు పౌష్టికాహార మిను సెట్ ప్రకారం గా విద్యార్థులకు అందించాలని.పదో తరగతి విద్యార్థులను విద్యా ఎలా అందిస్తున్నారని ఆయన ఆరాధించారు గతంలో చిరుతపల్లి వన్ ఆశ్రమ పాఠశాలలో కోసం అనేక ఉద్యమాలు చేశామని ఆదివాసి విద్యార్థులకు వివరించారు.ఆదివాసి విద్యార్థులు ఇప్పుడిప్పుడే ముందంజలో ఉన్నారని ఆదివాసి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆదివాసి విద్యార్థులకు సూచించారు.గతంలో ములుగు సబ్ కలెక్టర్గా విపి గౌతమ్ వెంకటాపురం వాజేడు మండలాలలో ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ భూములకు రక్షణగా దిమ్మల నిర్మించారని.ఆ దిమ్మలను వలస గిరిజనేతరులు ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు.కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నప్పటికీ,కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలపై మహిళలపై దాడి చేసిన గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు నమోదు చేయలేదని ఆయన అన్నారు.ఆదివాసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు ఎందుకని ఆయన మండిపడ్డారు.ఆదివాసి మహిళపై గిరిజనేతరులు దాడి చేస్తే అధికారి యంత్రాంగం నిద్రమత్తులో ఉన్నారా సమాధానం ఆదివాసులకు చెప్పాలి అని అన్నారు.ఐదో షెడ్యూల్లో ప్రభుత్వ భూములపై ఆదివాసీలకు ఉంటుంది ఐక్యరాజ్యసమితి చాలా స్పష్టంగా చెబుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం గాని గత ప్రభుత్వం గానీ ఎందుకు పట్టించుకోవడం లేదు ఆయన అన్నారు.ఐదవ షెడ్యూల్ భూభాగం అయిన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల కోసం చలో హైదరాబాద్ ఇందిరా పార్కు లో జూన్ మొదటి వారం లో జరిగే మహాధర్నను ఆదివాసి సంఘాలు కూడా ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నాయని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శ పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ కృష్ణ కొమరం భీం కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు





## చెరువుకొమ్ము తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### ఎల్లాయగూడెం ఎంపీటీసీ భూక్య రమాబాయి మైబూసింగ్ రాథోడ్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలో సిసి రోడ్డు పనులను ఎల్లాయగూడెం ఎంపీటీసీ భూక్య రమాబాయి మైబూ సింగ్ రాథోడ్ సోమవారం ప్రారంభించారు. ఎస్ఎఫ్ సి 2021–2022 స్పెషల్ గ్రాంట్ మండల ప్రజాపరిషత్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఉమ్మడి ఎల్లయ్యగూడెంలో సిడిఎఫ్ నిధులతో సీసీ రోడ్ల పనులను చేపట్టనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య రాందాస్, పంచాయతి కార్యదర్శి సాంబరాజు, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సు నాయక్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు వస్రాం నాయక్, అరుణ రవి నాయక్, సాంక్రియ, జయ బాబు, రవి నాయక్, స్వామి నాయక్, నరేష్, నౌష నాయక్, లక్ష్మణ్, శ్రీను నాయక్, రాజు, గ్రామ సిబ్బంది మంగీలాల్, అనుకు, పాల్గొన్నారు.

## మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నిమ్మనబోయిన అశోక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన నిమ్మనబోయిన అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్ బీసీ భవన్ లో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో లింగాపురంకు చెందిన నిమ్మనబోయిన అశోక్ ను మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ లు వ్యవహారించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మెపా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి ముదిరాజ్, పిట్టల కుమారస్వామి, నాగేష్, మధు తదితరులున్నారు.

## అర్ధనారీశ్వరుడి అవతారంలో శ్రీ సిద్దేశ్వరుడు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అర్ధనారీశ్వరుడి అవతారంలో శ్రీ సిద్దేశ్వరుడు సోమవారం భక్తులకు దర్శనమిచ్చాడు. చెన్నారావు పేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శ్రీ సిద్దేశ్వరుడిని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు అర్ధనారీశ్వరుడి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కగా అమలు చేయాలి



### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి11,మేజర్ న్యూస్ (సూర్య): మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అధ్యక్షతన రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన చర్యలు ఎన్నికల విభాగాల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఆదాయ, ఖర్చుల వివరాలు, సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, తదితర విభాగాలు భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పక్కాగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును జిల్లాలో అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు డొమెస్టిక్, వైలెన్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రకటనల ముందస్తు అనుమతులు, బహిరంగ సభలు, సమావేశాలు, ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎలాంటి ఆలస్యం లేకుండా స్పష్టమైన సమాచారం నివేదికలు రోజువారీగా సమర్పించాలని ఆయన అన్నారు. రోజువారి ఖర్చుల నివేదిక వివరాలు ఎక్స్పెండిచర్ అధికారులు పక్కాగా రికారడ్స్ ని నిర్వహించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిప్యూటీ సీఈఓ నర్మదా, సురేష్ డిసిఓ, ఎలక్షన్ సూపర్డెంట్, ఈడిఎం, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సద్వినియోగం చేసుకోవాలి



### జడ్పిటిసి బానోతు పత్తి నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బానోతు పత్తి నాయక్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం ఎంపీటీసీ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి, రైతుబంధు గ్రామ కన్వీనర్ అమ్మ రాజేష్ లతో కలిసి సోమవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం ఎంపీటీసీ నిధుల నుండి రూ. 2 లక్షల 80వేలు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 1 లక్ష 80 వేలు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

ఈ నిధులతో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కాసర్ల సురేష్ రెడ్డి, మరాటి రవి, గోవిందు సంపత్, మేడి సతీష్, అమ్మ రవి, మహేందర్, ఐలయ్య, మోహనా చారి, కుమారస్వామి, రమేష్, ఐలయ్య, విష్ణు, రాజశేఖర్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్పతి దీదీ ప్రధానమంత్రి, ఇందిరమ్మ గృహ పథకం కార్యక్రమాలను వీక్షించిన మహిళలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): లక్పతి దీదీ ప్రధానమంత్రి, ఇందిరమ్మ గృహ పథకం ముఖ్యమంత్రి కార్యక్రమాలను గ్రామాల్లోని మహిళలు వీక్షించారు. చెన్నారావుపేటలో మహిళా సంఘాల సభ్యులు సోమవారం లక్పతి దీదీ ప్రధానమంత్రి కార్యక్రమాన్ని వివిధ గ్రామాలలోని మహిళలు చరవాణి ద్వారా వీక్షించడం జరిగింది. జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న సేవలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళల విజయ గాధలను మహిళా సంఘ సభ్యులు వినిపించడం జరిగింది. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భద్రాచలంలో ప్రారంభించిన ఇందిరమ్మ గృహ కల్పన కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో టీవీల ద్వారా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, వివిధ గ్రామాల వివోఏలు కుమారస్వామి రమేష్, రమ, కోమల, అనిత, శ్యామ్, ఐలయ్య, ఎమ్మెస్ఏ పుప్పాల రజిత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పులి వెంకన్న



నెల్లికుదురుమార్చి11 మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాను సారంసిసిరోడ్డు పనులు ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకన్న అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఎండి మహబూబి ఇంటి వద్ద నుండి అస్లాంపాష ఇంటి వరకు,రూపు రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంటి నుండిబైపాస్ రోడ్డు వరకుఎనర్జీఎస్ నిధుల కింద సుమారు10లక్షలవ్యయంతోకాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పులి వెంకన్న కొబ్బరికాయలుకొట్టి,సీసీరోడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వంలోకనిపించే వరకే రోడ్లు పోసిగల్లీలలో మట్టి రోడ్లుమిగిల్చి ప్రజలను మోసం చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వంలోగల్లి గల్లి కి మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్డు పనులు పూర్తి చేస్తామనిఅన్నారు.ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో మండలంలోఅనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని అన్నారు.పేద ధనిక అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వంలోననిఅన్నారు.ఈకార్యక్రమంలో వరిపెళ్లి ఉప్పలయ్య,మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకన్న,వార్డు సభ్యులుపులిశ్రీను,మల్లయ్య,మద్ది రాజేష్,వెన్నం క్రాంతి,సలుగు హనుమంతు,ఆకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## అసత్యపు ప్రచారాలు చేయడం తగదు

పర్వతగిరి( మార్చి 11) సూర్య న్యూస్ : గత రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో కల్లెడ గ్రామస్తులైన ఆర్డీఎఫ్ వ్యవస్థాపకులు పలు ఆలయాల చైర్మన్ ఎర్రబెల్లి రామ్మోహన్రావు పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ సోమవారం నాడు కల్లెడ గ్రామస్తులు సంపెల్లి వెంకటేశ్వర్లు కొమరయ్య ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. కల్లెడ గ్రామానికి చెందిన చేన్నారావు దంపతులు అసత్యపు ఆరోపణలు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు పై చేయడం తగదు అన్నారు. కల్లెడ గ్రామ ప్రజలకు ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ఎటువంటి వారో తెలి యని వారు ఉండరు అని అన్నారు. విద్యాసంస్థలను నెలకొ ల్పి అనేక గుడిలను పున ప్రతిష్టాపన చేసి గ్రామ అభివృద్ధి కోసం అనేక ఆస్తులను డబ్బును ఖర్చుపెట్టిన రామ్మోహన్ రావు అసత్యపు మరియు అబద్ధపు నిందలు వేయడం మీ దంపతులకు సరి అయినది కాదు.ఏదైనా నిజా నిజాలు వాస్తవాలు ఆధారాలతో నిరూపించి ప్రచారాలు చేయడం మంచిది. మీపై జరిగిన వంటి దాడి రామ్మోహన్ చేసినట్టు ఎటువంటి సాక్షాలు లేవు అనవసర ఇటువంటి ప్రచారాలు చేయడం సరికాదు ఎవరో చేసిన దాడిని రామ్మోహన్ రావు చేపించారనే నిందలు మోపడం సరికాదు. గ్రామంలో ఎందరో బీద ప్రజలు తన వద్ద పని చేస్తున్నారు ఆ పని చేసే వారిలో ఎందరో ఎన్నో తప్పులు చేస్తుంటారు వాటిని రామ్మోహన్ రావు చేయించారు అనేది అసలు సరి అయినది కాదు దాన్ని గమనించి ప్రచారం చేయడం మంచిది. దాడి జరిపిన వారికి మీకు ఎటువంటి రాజకీయ కక్షలు ఉన్నాయో ఎవరికి తెలుసు ఊరిలో జరిగిన ఒక విషయాన్ని సీఎం దాక తీసుకెళ్తున్నారు అంటే ఇది రాజకీయ కుట్రే అని అర్థమవుతుంది. దీనికి శ రామ్మోహన్ రావు మీద నిందలు మోపి వారికున్న మంచి పేరుని వారి కుటుంబం చేసిన మంచి పనులను గ్రామ ప్రజలు మర్చిపోయేలా చేయడం మంచిది కాదు. ఆ తదుపరి చెన్నారావు బాధితులు బాల్య వీరస్వామి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం చెన్నారావు వద్ద కొనుగోలు చేసిన భూమిని మళ్లీ కావాలని ఇబ్బందులు గురిచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నపాక బాబు తక్కల్లపల్లి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పెండ్లి రవి గుండెపోటుతో మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్, తోట రమేష్, అరిగెల రాజ్ కుమార్, ఎరుకల రాజ్ కుమార్, కూస రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పారా బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలకు కోరె రాజు ఎంపిక




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పారా బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరె రాజు ఎంపికయ్యాడు. ఈనెల 10వ తేదీన దివ్యాంగ పారా స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆఫ్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ ఢిల్లీ స్టేట్ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ఢిల్లీలోని మోడరన్ స్కూల్ బారకాంబ రోడ్డులో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయన పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్ మెడల్ ను సాధించాడు. అంతేకాక మార్చి 20 నుండి 23వ తేదీ వరకు జార్ఖండ్ లోని టాటా నగర్ లో నిర్వహించే పారా బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. రాజు ఢిల్లీలో సహస్ర సీమా బల్ లో సిపాయిగా ఉద్యోగం చేస్తున్నాడు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు సాయంత్రం వేళలో ఢిల్లీలోని కమ్యూనిటీ సెంటర్ లో బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేసినట్లు తెలిపాడు.

# ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి

### జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం


ఏటూరునాగారం మార్చి 11మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు రామన్నగూడెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను సోమవారం రోజున సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన జడ్పీ కో-ఆప్షన్ వలీయబీ సలీమ్ మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి



లేకుండా భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పరీక్ష కేంద్రాలకు సమయానికి ముందే చేరుకునే విధంగా ఇంటి నుండి



బయలుదేరాలని ఒకరోజు ముందే ఏ సెంటర్ ఏ రూం అనేది హాల్ టికెట్ నెంబర్ చూసుకోవాలని అందరూ బాగా ఎగ్జామ్స్ రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్నం భోజన కార్మికుల



కు సూచించడం జరిగింది అలగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పడం జరిగింది అలాగే రామన్నగూడెం లోని ఎం పి పి ఎస్ స్కూల్ అంగన్వాడి సెంటర్ ను కూడా తనిఖీ చేసి తల్లులకు బాలింతలకు పిల్లలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వాళ్లే వినియోగించేలా సూచన చేయాలని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాంబశివరావు కోయాడ మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### అంకితభావంతో పనిచేయాలి: జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే

కాటారం, మార్చ్ 11, మేజర్ సూర్య న్యూస్: నిరుద్యోగ యువత తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్ లో యువజనుల సర్వీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగులు అన్ని రంగాల్లో ముందడుగు వేసినప్పుడు యువతకు అనుభవం వస్తుందన్నారు. అవకాశాలు వెతుక్కుంటూ వచ్చినప్పుడే వాటిని కాదని, వద్దని వచ్చిన అవకాశాలను సద్విని చేసుకున్నప్పుడే వ్యక్తి నైపుణ్యత పెరుగుతుందని అన్నారు. ప్రస్తుత ప్రైవేట్ రంగంలోనే అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగ యువతీ యువకులు ఇలాంటి అవకాశాలను వదులుకోకూడదని ఆయన హితావు పలికారు. ప్రభుత్వ ఉద్యోగాలకు లభించే అన్ని సదుపాయాలు లభించే అన్ని సదుపాయాలు ప్రైవేటు ఉద్యోగులకు లభిస్తాయని రంగాలు వేరైనా అంత మాత్రం నిజం పడవద్దు అని తెలిపారు. ప్రారంభంలో ఏ స్థాయి ఉద్యోగ కైనా తక్కువ వేతనం వస్తుందని నిరాశ చెందకుండా ఉండాలని అన్నారు. తన తండ్రి 500 రూపాయలకు ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహించారని గ్రామీణ వేతన పెరగకు వచ్చినట్లు తెలిపారు. కష్టపడి వృత్తి పట్ల నిబద్ధత అంకితభావంతో పనిచేస్తే వేతన పెరగడంతో పాటు గుర్తింపు వస్తుందని, తద్వారా తల్లిదండ్రులపై ఆధారపడకుండా మన కాళ్లపై మనమే



నిలబడడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఒకటిన్నర సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థలో ఉద్యోగ విధులు నిర్వహించాలని తల్లిదండ్రులపై ఆధారపడకుండా సొంతగా వచ్చిన వేతనంతో సివిల్ సర్వీస్ కు సన్నద్ధం అయ్యానని తెలిపారు. మనం ఉన్న ప్రాంతంలోనే ఉపాధి కల్పన జరగాలంటే కష్టమని ఉపాధి అవకాశాలు లభించే చోటు మనం ఎన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే మాట్లాడుతూ మారుమూల ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు మెగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణ కే పరిమితం కాకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## గాయపడిన వారిని పరామర్శించిన మడికొండ

### తక్షణమే వైద్య సేవలు అందించాలని డాక్టర్లు విజ్ఞప్తి



పరకాల, మార్చి 11, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని దళిత వాడ కు చెందిన మహిళలు కూలీ పనుల రీత్యా సోమవారం పరకాల నుండి భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలోని రైతుల వద్ద కూలీ పనులు ముగిం చుకొని తిరిగి వస్తు న్న క్రమంలో రూపురెడ్డి గ్రామ సమీ పంలో కూలీలు ప్రయాణిస్తున్న ఆటో ను టిప్పర్ ఢీ కొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న పరకాల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడి కొండ శ్రీను పరకాల పట్టణంలోని సివి ల్ ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ మహిళ కూలీలను నేరుగా కలిసి పరామర్శించారు. వారికి వెంటనే వైద్య సేవలు అందించాలని డాక్టర్లు కోరారు. ఆయన వెంట మంద నరేష్, మ డికొండ మహేష్, బొచ్చు రాజశేఖర్, బొచ్చు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల17న జిల్లా స్థాయి చెస్ పోటీలు

హనుమకొండ టౌన్, మార్చి 11, సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 17న హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -15 బాలబాలికల విభాగంలో వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 2009 జనవరి 1లోపు జన్మించిన వారు ఇందులో పాల్గొనవచ్చని కన్నా తెలిపారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులను ప్రశంసాపత్రాలను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9059522986లో సంప్రదించాలని తెలిపారు.



## సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్: ప్రజావాణి లో వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణి వినతుల విషయంలోఆయా శాఖల అధికారులు అశ్రద్ధ చేయవద్దనిసమస్య లపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 176 వినతులు అందాయని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, సిపిఓ సత్యనారాయణ , డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, మైనారిటి వెల్ఫేర్ డిడి మేన శ్రీను జిల్లా కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయించాలి

### వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ శివరాశి ప్రసాదరాజు




హనుమకొండ టౌన్, మార్చి 11, మేజర్ న్యూస్: అన్ని అర్హతలు, రాజకీయ అనుభవం ఉన్న తనకే వరంగల్ పార్లమెంటు టిక్కెట్ ఇవ్వాలని వరంగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ శివరాశి ప్రసాదరాజు అన్నారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాదరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా 1965 నుండి 1969 వరకు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,1987 నుండి 1999వరకు వరంగల్ మున్సిపల్ చైర్మన్ గా, అదే కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా, 1989 నుండి1991, 1996 వరకు జరిగిన అసెంబ్లీ,లోక్ సభ అభ్యర్థుల విజయానికి ఎనలేని కృషి చేశానన్నారు 1987నుండి 1992 వరకు వరంగల్ నగర ప్రజలకు మంచినీటి సరఫరా దోమల నిర్మూలన, వీధిలైట్లు, రోడ్లు, పార్కుల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి నగర ప్రజల మన్నలను పొందడంతో పాటు కూరగాయల వ్యాపారులకు రుణాలు మంజూరు చేయించి రిక్షా పుల్లర్లకు, హమాలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశానని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి కర్తవ్యం గా భావించే తనకు పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. విద్యావంతుడైన తనకు సీటు కేటాయించడం ద్వారా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కి కేంద్రం నుండి రావాల్సిన నిధులపై పోరాడి సాధించుతానని అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ బాధ్యులు తను గతంలో చేసిన సేవలను గుర్తించి తనకు సీటు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజేందర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కె పూర్ణచందర్, పి యాదగిరి, కొట్టే భాస్కర్, స్వామి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సదస్సుకు
# అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమ కొండ సూర్య ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మంగళవారం (నేడు) జరగనున్న మహిళా సదస్సు కు జిల్లా నుండి మహిళలు వెళ్లేందుకు అధికారులు సమ న్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్డిఏ, ఎంపిడిఓలు ఇతర అధికారులతో మహిళా సదస్సు విజయ వంతంపైప్రజాపాలన సేవా కేంద్రాల నివేదికపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మహిళా సదస్సుకు మహిళలు వెళ్లేందుకు బస్సులతో పాటు అల్పాహారం, భోజన , ఇతర వసతులను అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల నుండి బయలుదేరడం మొదలుకొని సమావేశం అనంతరం మళ్లీ గమ్యం చేరే వరకూ అంతా సాఫీగా ఉండే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లా నుండి పన్నెండు వందల మంది సభకు వెళ్లుతుండగా అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి సవరణ లు ఎలా జరుగు తున్నాయి అని వివరాలను ఎంపిడిఓలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సదస్సు సంబంధించిన ఏర్పాట్ల ను డి ఆర్డిఓ నాగజ్యోతి వివరించారు. ప్రతి మండలానికి రెండు బస్సులను ఏర్పాటు చేస్తున్నామని , మండలం నుండి వంద మంది చొప్పున సదస్సుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బస్సులో ఏపిఎం లైజన్ అధికారిగా ఉంటారని, అసిస్టెంట్ లైజన్ అధికారి , ఒక పోలీస్ పర్సన్ ఉంటారని అన్నారు. ఘట్ కేసర్ వద్ద ఒక ఫంక్షన్ హాల్ లో భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమన్వయం తో విజయవంతంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో జడ్పీ సీఈఓ విద్యాలత, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



### 500 రూపాయలకే నేరుగా లబ్ధిదారులకు
# గ్యాస్ సిలెండర్ అందించాలి
## ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్

కాటారం, మార్చ్ 11, మేజర్ సూర్య న్యూస్: ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలిండర్ నేరుగా 500 రూపాయలకు లబ్ధిదారులకు అందించాలని ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలిండర్ నేరుగా 500 రూపాయలకు లబ్ధిదారులకు అందించాలని, ముందు మొత్తం పైసలు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకుంటే ఆ తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో పైసలు జమ చేస్తాము అనే విధానాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. 500 రూపాయలు తీసుకొని గ్యాస్ సిలిండర్ ఇస్తే ఏ గందరగోళం ఉండదని పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పైసలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని చెప్పి రెండు మూడు నెలలు జమ చేసి ఆ తర్వాత జమ చేయలేదు అని విమర్శించారు. మొత్తం పైసలు ముందు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకుంటే పేదలకు ఆర్థికంగా ఇబ్బంది ఉండదని వీటన్ని దృష్టిలో ఉంచుకొని నేరుగా లబ్ధిదారులకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అకాల బాబు యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# నగరంపల్లి వాసులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు
### కలెక్టర్ భవేష్ మిశ్రా,
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం మేజర్ న్యూస్: సింగరేణి సంస్థ కేటికే ఓసి–3 ప్రాజెక్టు ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం గణపురం మండలం, రామప్పకాలనీలో ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంపల్లి వాసులు ఓపెన్ కాస్ట్ ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామి ఇచ్చామని, ఇచ్చిన హామి మేరకు నేడు ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు చెప్పారు. నగరంపల్లిలో వైద్య కళాశాల, ఆయుష్ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు కానున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్, హైదరాబాదులో లభించే వైద్య సేవలు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయని, ఈ ప్రాంతం గణనీయమైన అభివృద్దిని సాధిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. భూములు కోల్పోయిన నిర్వాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించామని, మొత్తం 250 దరఖాస్తులు రాగా క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇంకా ఎవరైన అర్హులు మిగిలిపోతే తగిన ఆధారాలతో దరఖాస్తు చేస్తే విచారణ నిర్వహించి తగు చర్యలు చేపట్టి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఇచ్చిన పట్టాల ఆధారంగా లబ్ధిదారులు తక్షణమే భూమి పూజ చేసుకోవాలని, అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. దళారులను ఆశ్రయించి మోసాలకు గురికావొద్దని, ఏదైనా సలహాలు, సందేహాల కొరకు తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ మాట్లాడుతూ గతంలో కొంత మంది ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని ప్రజలను మోసాలకు గురిచేసినట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటిలలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిందని నియోజక వర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఓపెన్ కాస్ట్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నగరంపల్లి గ్రామానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రానున్న 4,5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం వరంగల్ మాదిరిగా అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. సి.ఎస్.ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సుబిలిటి) నిధులు ద్వారా ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. మొత్తం 84 మంది లబ్దిదారులకు చెల్పూర్ గ్రామ పరిధిలోని 143 సర్వే నెంబరులో 200 గజాలు చొప్పున ఇంటి స్థలాల పట్టాలను అందచేసినట్లు చెప్పారు. ఇండ్లు నిర్మించుకోలేని పేదవారుంటే వారికి ప్రభుత్వ పరంగా ఇండ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మంగీలాల్, తహశీల్దార్ మురళీధర్ ఎంపిడివో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి కృషి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ టౌన్, మార్చి 11, మేజర్ న్యూస్: హన్మకొండ 31 వ డివిజన్ దీన్ దయాళ్ నగర్ లో సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సంధర్భంగా కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలతో పాటు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలను అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీ స్కీంలో భాగంగా జీరో బిల్ కరంట్ బిల్ ను నాయిని రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు నెక్కొండ కల్పనా కిషన్ కుమార్, మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, రవి నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, అభ్యర్ధి నలుబొల సతీశ్, తోట పవన్, డాక్టర్ శ్రవణ్ సయ్యద్ అఫ్సర్, వల్లపు ఐలయ్య, బొంత వెంకన్న, ఆలాకుంట శ్రీనివాస్, వల్లపు సాయిలు, వల్లపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!



### పాలకుర్తి రైతన్నల కోసం నీళ్ళు తీసుకొచ్చిన ఘనత నాదే

### కెసిఆర్ హయాంలో తెలంగాణ సస్యశ్యామలం

### రైతుల కోసం బాబ్లీ ప్రాజెక్టు ఉద్యమం చేసి జైల్లో ఉన్నా

### ఎకరానికి రూ. 20 వేల నష్ట పరిహారం అందించాలి

### రైతుల కోసం సచివాలయం ముందు ధర్నా చేస్తా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి, మార్చి11 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని పాలకుర్తి రైతన్నల కోసం నీళ్ళు తీసుకొచ్చిన ఘనత తనదేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా ,ధర్మగడ్డ తండా,సీతారాంపురం గ్రామాలలో నీళ్ళు లేక ఎండి పోయిన రైతుల పంట పొలాలను ఎర్రబెల్లి పరిశీలించారు. మూడు నెలల నుండి నీళ్ళు లేక పండించిన పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రికి తమ గోడును రైతులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నీళ్ళు లేక చేతికొచ్చిన పంట పొలాలు పూర్తిగా ఎండిపోయాయని, పది సంవత్సరాలు నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు నీళ్ళు తీసుకొచ్చానని,కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్షంతో నీళ్ళు తీసుకురాలేకపోతున్నారని, కెసిఆర్ ప్రభుత్వంలో రిజర్వాయర్,చెక్ డ్యాంలతో చెరువులు నింపామని రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని తెలిపారు. తాను రాజకీయం చేయడం లేదని,నీళ్ళు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే వాళ్లకు ధైర్యం చెప్పేందుకే పంట పొలాలను సందర్శించి సంబధిత అధికారులతో మాట్లాడానని రెండు,మూడు రోజుల్లో నీళ్ళు రాకుంటే తీవ్రంగా పరిగణిస్తానని,అవసరమైతే సచివాలయం ముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. నీళ్ల కోసం బాబ్లీ ప్రాజెక్టుపై పోరాటం చేసి జైలుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. మంత్రుల,ఎమ్మెల్యేల నిర్లక్ష్యం వల్లనే నీళ్ళు ఇవ్వలేకపోతున్నారని,గతంలో అన్ని ప్రాంతాలకు నీళ్ళు అందించానని,కానీ ఇప్పుడు రైతులను ఎవ్వరూ పట్టించుకోవట్లేదని,నేను అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా రాత్రివరకు నీళ్లను అందించాలని,ఇప్పటికే సగం పంటలు ఎండిపోయాయని,మిగతా పంటలైనా ఎండిపోకుండా నీళ్ళు అందించాలని,బోర్లు వేస్తే పడక రైతులు లక్షలు ఖర్చు చేశారని,ఎండిపోయిన పంటలకు ఎకరానికి 20 వేలు నష్ట పరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# సేవలను గుర్తించి పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

### మూడు తరాలుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి

### మీడియా సమావేశంలో

### ఎంపీ ఆస్పిరెంట్ సునీత ఆనంద్ కుమార్

హనుమకొండ టౌన్, మార్చి 11, మేజర్ న్యూస్ : మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఏనాడు పదవి ఆశించకుండా పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించిన ఎంపీ ఆనంద్ కుమార్ సతీమణిగా ఉన్నత విద్యావంతురాలిగా సామాజిక సేవకురాలిగా గుర్తించి తనకు వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని ఎంపీ ఆస్పిరెంట్ సునీత ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని సెయింట్ పాల్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీత ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు 35 శాతం రిజర్వేషన్ ఉన్నందున మహిళ కోట కింద తనకు టికెట్ కేటాహించాలి అని ఏఐసీసీ, టీపీసీసీ పెద్దలను కోరుతున్న అన్నారు. క్రిస్టియన్ ఫెలోషిప్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉన్న తనకు టికెట్ కేటాయించడం ద్వారా వరంగల్ పార్లమెంట్ సీటును భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీకి వీరవిదేరాలుగా పని చేసుకుంటూ



వస్తు సెయింట్ పాల్ హైస్కూల్ ప్రిన్సిపల్ గా ఏడు నియోజకవర్గాలలో ఉన్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు సుపరిచితులు ఉండడం కూడా తమ కలిసి వస్తుందని అన్నారు. తన సేవలను గుర్తించి తనకు పార్లమెంటు సీటు కేటాయించాలని ఆమె కోరారు.